సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పోడు సమస్యలు పరిష్కరించాలి

సీఎం రేవంత్‌ను కోరిన ఆదివాసీ సంఘాల నాయకులు

తాడ్వాయి, జనవరి 30 : ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల పోడు భూముల సమస్యలతో పాటు ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు, ఆదివాసీ సంఘాల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మంగళవారం వారు ముఖ్యమంత్రిని సచివాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. జూన్ 2014 నుంచి 2023 కాలంలో ఆదివాసీల నుంచి అటవీ శాఖ స్వాధీనం చేసుకున్న భూములను ఆదివాసీలకు అప్పగించడంతో పాటు అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. డ్రిప్, విద్యుత్ సౌకార్యాలు కల్పించి పామాయిల్ తోటలు, పండ్ల తోటలు, తేనె, పట్టు పురుగుల పెంపకానికి సబ్సిడీ ఇవ్వాలన్నారు. హక్కు పత్రాలు ఉన్న భూముల్లో బోరు వేస్తుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని సీఎంకు వివరించారు. వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో వేలాదిమంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారని, ఇక్కడి యాజమాన్య పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులు ఆదివాసీలతో నింపేలా జీవో నంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఇందుకోసం ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మాణం చేసి, చట్ట సభల్లో ఆమోదం తెలిపి చట్టబద్ధత కల్పించాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి, కాంగ్రెస్ ములుగు జిల్లా నాయకుడు లచ్చుపటేల్, టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర నాయకుడు క్రిష్ణబాబు, సంతోష్‌కుమార్, రవి, ఆనందరావు, రమేశ్, రమేశ్ బాబు, భాస్కర్‌రావు, సత్యనారాయణ, రాధ, నందు, దిలీప్ ఉన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి మండలంలోని కమలాపూర్, రాంపూర్ గ్రామాల మధ్య గట్టమ్మ గుడి సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో నీరు పెద్ద ఎత్తున వృథాగా పోతున్నది. 15 రోజులుగా ఈ లీకేజీని పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. పైప్‌లైన్ నుంచి కలుషిత నీరు ప్రజలకు చేరి వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని, అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.

లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్

కొడవటంచలో పలు దుకాణాలకు వేలం

సమకూరిన రూ. 13.95 లక్షల ఆదాయం

రేగొండ, జనవరి 30 : మండలంలోని కొడవటంచ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఏడాది పాటు వివిధ దుకాణాలు నిర్వహించుకోవడం కోసం మంగళవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 13.95 లక్షల ఆదాయం సమకూరింది. కొబ్బరికాయల విక్రయానికి రూ. 9.23 లక్షలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు రూ. 1.25 లక్షలు, బొమ్మల దుకాణానికి రూ. 1.52 లక్షలు, పూలు, స్వీట్ షాపులకు రూ. 85 వేల చొప్పున, పేలాలు అమ్మకానికి రూ. 6,500కు వ్యాపారులు వేలం పాడి దక్కించుకున్నట్లు ఆలయ చైర్మన్ మాదాటి అనిత తెలిపారు. కాగా, మార్చి 19 నుంచి ఏప్రిల్ 9 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరి కాయలు, పూల విక్రయం, కొబ్బరి ముక్కల పోగు కోసం సరైన ఆదాయం రాకపోవడంతో వేలం పాటను వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈవో బిళ్ల శ్రీనివాస్, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, ధర్మకర్తలు మాదాటి కరుణాకర్‌రెడ్డి, పోగు సుమన్, కనుకుంట్ల దేవేందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOSTEL FOR SALE



★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ – 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ –3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428

CHANGE OF NAME

★I, GANDHAM NEELIMA (New Name), previously called THOTA NEELIMA (Old Name), R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochammamaidan, Warangal-506002, for all purposes.
NTW-14005

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సారలమ్మ ఆలయ పనులు పూర్తి చేయాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, జనవరి 30 : కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె సారలమ్మ ఆలయాన్ని సందర్శించి పెయింటింగ్, లైటింగ్, ఆలయ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలోని మీడియా పాయింట్‌ను సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. అక్కడి నుంచి గద్దెల వద్ద మీడియా కోసం నిర్మిస్తున్న నూతన మంచె పనులను పరిశీలించారు. త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని పీఆర్ ఈఈ అజయ్‌కుమార్‌ను ఆదేశించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా గద్దెల వద్ద ఏర్పాట్లు చేయాలని ఈవో రాజేంద్రంను ఆదేశించారు. బెల్లం పోగు చేసుకునే ప్రాంతాన్ని పరిశీలించి ఈగలు వృద్ధి చెందడాన్ని గమనించి మందులు పిచికారీ చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గద్దెల వద్ద బెల్లం పోగు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గద్దెల వద్ద ఏర్పాట్లను ఈవోను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- త్వరలో జిల్లా ఆస్పత్రికి యంత్రాలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ/టేకుమట్ల/చిట్యాల/మొగుళ్లపల్లి, జనవరి 30 : భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 7వ స్థాయీ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో వైద్యరంగాన్ని మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. త్వరలోనే జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సీటీ, ఎంఆర్ఐ, ప్లేట్‌లెట్స్ కౌంటింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రతి పీహెచ్‌సీలో ప్లేట్‌లెట్స్ మిషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా అందించాలని డీఎంహెచ్‌వో మధుసూదన్‌కు సూచించారు. జిల్లాకు కావాల్సిన అంబులెన్స్‌లను త్వరలోనే అందజేస్తామన్నారు. జిల్లాలో సొంత, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, టేకుమట్లలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశానికి హాజరయ్యారు. వెలిశాలలో రూ. 5 లక్షలతో చేపట్టనున్న సైడ్ కాల్వ పనులకు శంకుస్థాపన చేశారు. టేకుమట్ల–రాఘవరెడ్డి మధ్య చలివాగులో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డును ప్రారంభించారు. అలాగే చిట్యాల మండలం కాల్వపల్లిలో రూ. 20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ప్రారంభించారు. రూ. కోటి నిధులతో గ్రామ ప్రవేశంలో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శివాజీ, గాంధీ విగ్రహాలను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఆరె కుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో టేకుమట్ల, మొగుళ్లపల్లి జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, జోరుక సదయ్య, ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, సీడీపీవో అవంతి, చిట్యాల, మొగుళ్లపల్లి ఎంపీపీలు దావు వినోద, యారసుజాత సంజీవరెడ్డి, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మీసంజీవ్, గూట్ల తిరుపతి, బలేరావు మనోహర్‌రావు పాల్గొన్నారు.

బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నిషిధర్‌రెడ్డి

నిషిధర్‌రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఏడు నూతల నిషిధర్‌రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించారు. నిషిధర్ రెడ్డి రేగొండ సర్పంచ్‌గా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. నిషిధర్‌రెడ్డి తండ్రి విజేందర్‌రెడ్డి బీజేపీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్

కృష్ణకాలనీ, జనవరి 30 : తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం భూపాలపల్లి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, సీఈవో విజయలక్ష్మి, అన్ని మండలాల జడ్పీటీసీలు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు విజయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామక రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇర్ఫాన్ హుస్సేన్, నేతాజీ, మార్క శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్, శ్యాంసుందర్, దేవేందర్, శ్రీనివాస సాయి, పవన్, రిషిత, రమాకాంత్‌రెడ్డి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణకు తరలిన టీవీకేఎస్ నాయకులు

గణపురం, జనవరి 30 : తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం హెచ్–58 నూతన క్యాలెండర్, డైరీని మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించగా, స్థానిక కేటీపీపీ టీవీకేఎస్ నాయకులు తరలివెళ్లారు. జెన్‌కో అధ్యక్షుడు ఎలకంటి రఘోత్తంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీ జాన్సన్, కోడూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, భూపాలపల్లి జిల్లా నుంచి కేటీపీపీ టీవీకేఎస్ రీజినల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు లింగంపల్లి రాజేశ్వర్‌రావు, తోట మల్లిక్, నాయకులు పుట్టపాక కిరణ్, మాధవరావు, నాగరాజు, శ్రీలత, నరేందర్, సంపత్ కుమార్, విజేందర్ తరలివెళ్లారు.

జాతిపిత ఆశయ సాధనకు కృషి చేయాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- మహాత్మాగాంధీకి ఘనంగా నివాళి


భూపాలపల్లి రూరల్ : మౌనం పాటిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు

భూపాలపల్లి రూరల్/మహదేవపూర్/ రేగొండ/ కాటారం, జనవరి 30 : మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేశ్‌కుమార్, వర్టికల్ డీఎస్పీ నారాయణ నాయక్, ఏవో వసీం ఫర్జానా, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డీ రమేశ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్, అధ్యాపకులు సదాశివ్, సరిత, సదానందం, సంధ్య, శ్వేత, శైలజ, పిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. రేగొండ మండలంలోని రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాలలో మహాత్మా గాంధీ చిత్రపటానికి హెచ్ఎం కామిడి సతీశ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాటారం మండలంలో డీవైఎఫ్ఐ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళులర్పించగా, అనంతుల శ్రీనివాస్, శ్రీకాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు కార్యాచరణ రూపొందించాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, జనవరి 30 : మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో ఎక్సైజ్, పోలీసు విద్యాశాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలని, డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు ఎస్పీ నరేశ్ మాట్లాడుతూ ఈ నెలలో 5 కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఏవో విజయభాస్కర్, డీపీఆర్వో శ్రీధర్, ఎక్సైజ్, పోలీస్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్‌తో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఆర్డీవో రమాదేవి,సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ నిర్వహణకు 7 కమిటీలు

కలెక్టర్ ఆదేశాల మేరకు సమీకృత కలెక్టరేట్ నిర్వహణకు జిల్లా అధికారులతో ఏడు కమిటీలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడేలా కమిటీలు కృషి చేయాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి


ములుగు రూరల్ : ర్యాలీని ప్రారంభిస్తున్న అల్లెం అప్పయ్య

కృష్ణకాలనీ/ములుగురూరల్/మంగపేట/వాజేడు/కాటారం, జనవరి 30 : కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, దాని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అన్వేషిణి, ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రెండు జిల్లాల్లో కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ములుగులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని డీఎంహెచ్‌వో అప్పయ్య ప్రారంభించి మాట్లాడారు. డీపీఎంవో సాంబయ్య, జయరాజ్, డెమో తిరుపతయ్య, హెచ్ఈ భాస్కర్, సీహెచ్‌వో శకుంతల, శారద పాల్గొన్నారు. భూపాలపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, సీహెచ్‌వో రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాటారం మండలం దామెరకుంట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి మౌనిక కుష్టు వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ విజయలలిత, సీహెచ్‌వో నిర్మల, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎంలు పద్మ, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగపేట మండలం చుంచుపల్లి పీహెచ్‌సీ ఆవరణలో వైద్యులు యమున, వేణు ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. వైద్య సిబ్బంది శైలజ పాల్గొన్నారు. వాజేడు పీహెచ్‌సీ నుంచి హనుమాన్ సెంటర్ వరకు వైద్యుడు మధుకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కుష్టు నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సూర్యప్రకాశ్, హెల్త్ సూపర్‌వైజర్లు కోటిరెడ్డి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు నగేంద్రకుమారి, లలితకుమారి పాల్గొన్నారు.

ఔదార్యం చాటిన స్నేహితులు

మొగుళ్లపల్లి, జనవరి 30 : మండలంలోని మేదరమెట్లకు చెందిన ముదురుకోళ్ల స్వరూప అనారోగ్యంతో బాధ పడుతుండగా విషయం తెలుసుకున్న ఆమె పదో తరగతి స్నేహితులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వారంతా జమ చేసిన రూ. 35,000 నగదును స్వరూప ఇద్దరు కుమార్తెల పేరు మీద పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందుకు సంబంధించిన పత్రాలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు రఘు, గణేశ్, విజేందర్, మహేశ్, పరేశ్, క్రాంతి, విజయ్, సుమన్, ఉపేందర్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు, జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

ప్రజా సంక్షేమానికి కృషి : భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు

వాజేడు, జనవరి 30 : జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మొరుమూరు గ్రామ పంచాయతీ పరిధి ప్రగళ్లపల్లిలో మంగళవారం వారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. జిల్లా పరిషత్ నిధులు రూ.30 లక్షలతో ప్రగళ్లపల్లిలో ఐదు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు రైతులు గ్రామ శివారు నుంచి వెళ్లున్న పాలెం వాగు ప్రాజెక్టు కాలువ నీటిని స్థానిక చెరువులోకి మళ్లించాలని ఎమ్మెల్యేను కోరారు. అధికారులతో మాట్లాడి నీరు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శారద, జడ్పీటీసీ తల్లడి పుష్పలత, మొరుమూరు సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్, బీఆర్ఎస్ వాజేడు, వెంకటాపురం మండల నాయకులు ముడిగ తిరుపతియాదవ్, అచ్చ నాగేశ్వర్‌రావు, పెనుమల్లు రామకృష్ణారెడ్డి, గంప రాంబాబు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు ఎమ్మెల్యే సన్మానం

వెంకటాపురం (నూగూరు) జనవరి 30 : సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సర్పంచులను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, సీనియర్ నాయకులు గూడవర్తి నర్సిమూర్తి, వేల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్, మండల కార్యదర్శి పిల్లారిసెట్టి మురళి, అధికారప్రతినిధి డర్రా దామోదర్, సర్పంచులు చిడెం యామిలి, పూజారి ఆదిలక్ష్మి, పూనెం శ్రీదేవి, లాలిబాబు, సూరిబాబు, నాయకులు జాగర శివాజీయాదవ్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

కృష్ణకాలనీ, జనవరి 30 : మద్యం సేవించి వాహనాలు నడపొద్దని భూపాలపల్లి డీఎస్పీ రాములు డ్రైవర్లను హెచ్చరించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్ నుంచి ఊర్వశి థియేటర్ వరకు లారీలతో ర్యాలీ నిర్వహించి, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలని, లైసెన్స్ లేకుండా లారీలు నడపొద్దన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణి, కాకతీయ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బాలుచందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి బిల్లా అశోక్‌రెడ్డి, కోశాధికారి బేతు రమేశ్ యాదవ్, పోలీసు సిబ్బంది, లారీ ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

ములుగులో దొంగ నోట్ల కలకలం

ములుగురూరల్, జనవరి 30 : జిల్లా కేంద్రంలో మంగళవారం దొంగ నోట్లు కలకలం రేపాయి. స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో విద్యుత్ శాఖ అధికారులు జమ చేస్తున్న డబ్బుల్లో మూడు రూ.500 దొంగ నోట్లుగా గుర్తించారు. ములుగు, మల్లంపల్లి, తాడ్వాయి, వెంకటాపూర్ మండలాల్లోని గ్రామాల నుంచి విద్యుత్ శాఖ అధికారులు ఇటీవల రూ.7,12,464 కరెంట్ బిల్లులు వసూలు చేశారు. ఆ మొత్తాన్ని అధికారులు బ్యాంకులో జమ చేస్తుండగా మూడు రూ.500 నోట్లను దొంగవిగా గుర్తించి బ్యాంకు అధికారులు సీజ్ చేశారు. విషయాన్ని విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు అక్కడికి చేరుకొని నిర్ధారించుకున్నారు. కాగా, మేడారం మహా జాతర సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దుకాణదారుల వద్ద ఈ దొంగ నోట్లు వచ్చి ఉంటాయని విద్యుత్ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు.

పోక్సో కేసులో ఒకరికి జైలు

ములుగురూరల్, జనవరి 30 : పోక్సో కేసులో ఒకరికి నాలుగేండ్ల జైలు శిక్ష పడినట్లు ఎస్పీ శబరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన మండల హర్షవర్ధన్‌పై 2022లో నాటి ఎస్సై తాహిర్‌బాబా లైంగికదాడి కేసు నమోదు చేశాడన్నారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ సత్యనారాయణ వాదించగా ప్రస్తుత ఎస్సై రవికుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ కమలాకర్ సాక్షులను ప్రవేశపెట్టారు. వాదోపవాదాలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలితా శివజ్యోతి నిందితుడికి నాలుగేండ్ల శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించారని పేర్కొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలని రాస్తారోకో

వెంకటాపురం (నూగూరు), జనవరి 30 : మండలంలోని బీసీ మర్రిగూడెం పంచాయతీ నుంచి ఎడ్జర్లపల్లి గ్రామం వరకు ఉన్న ఆర్అండ్‌బీ రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతూ మంగళవారం బీసీ మర్రిగూడెం గ్రామస్తులు దుర్గమ్మగుడి సెంటర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరమ్మతుల కోసం ఆరు నెలల కింద అధికారులు రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేశారన్నారు. పనులు పూర్తి చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన స్పందించి రోడ్డు వేయాలని వారు కోరుతున్నారు.

11న రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్

ఏటూరునాగారం, జనవరి 30 : మండలకేంద్రంలో ఫిబ్రవరి 11న సూర్య షొటోకాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే 6వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ వాల్ పోస్టర్లను ఎస్సై కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ పోటీల్లో పాల్గొంటారని టోర్నమెంటు చీఫ్ పాయం సురేశ్ తెలిపారు. గిరిజన భవన్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి బ్రోంజ్, సిల్వర్, గోల్డ్ మెడల్స్ ప్రధానం చేయనున్నట్లు చెప్పారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

కృష్ణకాలనీ, జనవరి 30 : భూపాలపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు వేశాలపల్లి, భాస్కర్‌గడ్డ, పెద్దకుంటపల్లిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని కౌన్సిలర్ బానోత్ రజితా జుమ్ములాల్ సూచించారు. మంగళవారం వేశాలపల్లిలో రూ.40 లక్షలతో చేపట్టిన సైడ్‌కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


శిబిరంలో మాట్లాడుతున్న ఎండీ సందానీ

గణపురం, జనవరి 30 : రక్తదానం ప్రాణదానంతో సమానమని భూపాలపల్లి జిల్లా రవాణా శాఖాధికారి ఎండీ సందానీ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 60 మంది రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'ప్లాస్టిక్ రహిత మేడారం'పై అవగాహన కల్పించాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 30 : పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత మేడారం జాతరపై వచ్చేనెల 24వరకు అన్ని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్, సైన్స్ అధికారి బీ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాలుష్య ని యంత్రణ మండలి, పర్యావరణ విద్యా విభాగం, విద్యాశాఖ ఆధ్వర్యంలో 8, 9వ తరగతి విద్యార్థులకు మాదిరి జిల్లా పరిషత్ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాల్లో గ్రామస్తులు, స్వచ్ఛంద సం స్థలు, అధికారులు, విద్యా కమిటీ సభ్యు లు, పోలీసు అధికారులు పాల్గొనేలా చూ డాలని,మరిన్ని వివరాలకు 9010451 789 సంప్రదించాలని వారు సూచించారు.